APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక
Voice of Truth

విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి,
వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో
పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు
మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక : 175 | పేజీలు : 04 వెల రూ. 2/- | మంగళవారం 18-08-2026
PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 175 | PAGES : 04 PRICE : 2 | TUESDAY 18 AUGUST 2026

## విద్యార్థుల సమయాన్ని వృథా చేస్తున్నారు.

- మూడు సబ్జెక్టుల యూజీసీ-నెట్ పరీక్షలు రద్దు
- ఎన్‌టీఏపై రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం
- "తప్పు ఎన్‌టీఏది.. శిక్ష విద్యార్థులకా?" అని ప్రశ్న
- విద్యార్థుల సమయం, డబ్బు వృథా చేస్తున్నారని విమర్శ



యూజీసీ-నెట్ పరీక్ష నిర్వహణలో ఎన్‌టీఏ లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. "ఎన్‌టీఏ తప్పు చేస్తోంది.. మిగతా 2లో

## హర్మూజ్‌ను అమెరికా భూభాగంగా ప్రకటిస్తా!: ట్రంప్

- ప్రపంచ చమురు సరఫరాకు కీలకమైన హర్మూజ్ జలసంధిపై అమెరికా అధ్యక్షుడు

డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

- ఇప్పటిదాకా కేవలం దాని నియంత్రణ మాత్రమే తమదేనంటూ ఆయన ప్రకటించుకుంటూ వస్తున్నారు.



ప్రపంచ చమురు సరఫరాకు కీలకమైన హర్మూజ్ జలసంధిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటిదాకా కేవలం దాని నియంత్రణ మాత్రమే తమదేనంటూ ఆయన ప్రకటించుకుంటూ వస్తున్నారు. మిగతా 2లో

### 148 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి..
## ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం



- డీఎస్సీ పరీక్షను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహించామన్న లోకేశ్
- విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు విప్లవాత్మక మార్పులు తెచ్చామని వెల్లడి
- వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులకు మద్యం దుకాణాల వద్ద నిలబెట్టిందని మండిపాటు
- డిగ్రీ పూర్తి కాగానే క్రికెటర్ శ్రీ చరణికి ప్రభుత్వ ఉద్యోగం: అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. సభలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... డీఎస్సీ నిర్వహణ, విద్యావ్యవస్థలో చేపట్టిన సంస్కరణలపై కీలక వివరాలు వెల్లడించారు. డీఎస్సీ పరీక్ష ప్రక్రియను ప్రభుత్వం ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహించిందని, మిగతా 2లో

- ★ ములుగు, పరకాల సభల్లో నిప్పులు చెరిగిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ★ మా ప్రభుత్వంలో ఆడబిడ్డలు, ఉద్యమకారులకు అవకాశాలు
- ★ రైతులు, మహిళలు, నిరుద్యోగుల సంక్షేమమే మా ఎజెండా
- ★ సామాజిక న్యాయం మా నైజం..
- ★ సెప్టెంబర్‌లో అసెంబ్లీ పెడతా.. అన్ని లెక్కలు అక్కడ మాట్లాడతాం
- ★ 2029లో రెట్టింపు మెజారిటీతో గెలిపించండి
- ★ పరకాల, ములుగు సభల్లో ప్రసంగించిన ముఖ్యమంత్రి

### కేసీఆర్‌ది కుటుంబ పాలన...
# నాది సామాజిక పాలన

**కుటుంబ పాలనకు.. ప్రజా పాలనకు తేడా ఇదే**



'కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే ఆయన కుటుంబానికే లాభం.. నేను ముఖ్యమంత్రి అయితే ప్రజలకే లాభం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కుటుంబ సభ్యులు, బంధువులకే పదవులు దక్కాయని.. తమ ప్రజా ప్రభుత్వంలో ఆడబిడ్డలు, ఉద్యమకారులు, సామాజిక వర్గాలకు అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఉమ్మడి వరంగల్ పరిధిలోని ములుగు, పరకాలలో ఆదివారం నిర్వహించిన వివిధ కార్యక్రమాలు, 'ప్రజా పాలన--ప్రగతి బాట' బహిరంగ సభల్లో సీఎం ప్రసంగించారు. 'రక్తం పంచుకుని పుట్టకపోయినా సీతక్కను ఆడబిడ్డగా గౌరవిస్తున్నా. ఇంకోవైపు రక్తం పంచుకుపుట్టిన సోదరిని ఆస్తికోసం ఇంటి నుంచి పంపించారు. సలాక కాల్చి కొడుక్కి బుద్ధి చెప్పాల్సిన తండ్రి ఫామ్‌హౌస్‌లో పడుకున్నాడు. మిగతా 2లో

## లక్షలాది కుటుంబాలకు అండగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్



- తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలు, మహిళలు, రైతులు, వృద్ధుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా నిర్వీర్యం చేస్తోందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలు, మహిళలు, రైతులు, వృద్ధుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా నిర్వీర్యం చేస్తోందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకం రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను నిరసిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మిగతా 2లో

### బాబూ.. ప్రశ్నిస్తే టీచర్లపై
# సస్పెన్షన్ విధిస్తారా?

**అది నేరమా?.. టీచర్ల సస్పెన్షన్‌పై వైఎస్ జగన్ ఫైర్!**

- టెట్ నుంచి మినహాయింపు కోరిన ఐదుగురు టీచర్లను సస్పెండ్ చేశారన్న జగన్
- చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం
- ఇది కక్ష సాధింపు చర్యేనని సోషల్ మీడియాలో విమర్శలు
- సస్పెన్షన్లు ఎత్తివేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్
- టీచర్లకు న్యాయపరంగా అండగా ఉంటామని హామీ



చంద్రబాబూ.. ప్రభుత్వ ఉద్యోగులపై, అందులోనూ టీచర్లపై కక్ష సాధింపు చర్యలేంటని ప్రశ్నించారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. టెట్ నిబంధన వల్ల మిగతా 2లో

### ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు శాశ్వత మైలురాయి



- గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశం
- ఆత్మహత్యాయత్నానికి దారి తీసిన పరిస్థితులపై ఆరా
- బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం

రాజమహేంద్రవరం సమీపంలో పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీ నూకరాజు కుటుంబ సభ్యులతో కలిసి మిగతా 2లో

### పేరు మార్చినంత సులువుగా
## హాస్పిటల్ కట్టిన చరిత్రను మార్చలేవు

**22-Aతో రేవంత్ ప్రభుత్వం గందరగోళానికి తెరలేపింది'**

- తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావు మరోసారి ధ్వజమెత్తారు.
- రాష్ట్రంలో 30 శాతం ప్రభుత్వం నడుస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.
- కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇచ్చినట్టే.. కేసీఆర్ ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవాల పేరుతో కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు.



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావు మరోసారి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 30 శాతం ప్రభుత్వం నడుస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో చిట్‌చాట్‌లో మిగతా 2లో

## 22-A పేరుతో సామాన్యులను ఇబ్బంది పెడితే సహించబోం



- సామాన్యులను 22-A పేరుతో ఇబ్బంది పెడితే సహించేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.
- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం, ఆయా సమస్యల్లో జాప్యం చేస్తే ఇకపై సహించబోమని వార్నింగ్ ఇచ్చారు.

సామాన్యులను 22-A పేరుతో ఇబ్బంది పెడితే సహించేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం, మిగతా 2లో

- ➤ నియామక ప్రక్రియ వివరాలన్నీ ఆన్ లైన్‌లోనే
- ➤ డీఎస్సీపై వైసీపీవి హిట్ అండ్ రన్ చర్యలు
- ➤ ఒడిశా కూలీలు, 90 ఏళ్ల జగన్ జెన్జీలతో ఫేక్ ప్రదర్శనలు
- ➤ ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని వైసీపీకి సవాల్
- ➤ శాసనసభలో మెగా డీఎస్సీ నియామకాలపై సీఎం చంద్రబాబు ప్రసంగం
- ➤ మెగా డీఎస్సీ నియామకాల్లో ఎక్కడా డీవియేషన్ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.
- ➤ నియామక ప్రక్రియకు సంబంధించిన వివరాలన్నీ పారదర్శకంగా ఆన్ లైన్‌లోనే ఉంచామన్నారు.
- ➤ వైసీపీ నేతలు హిట్ అండ్ రన్ చర్యలతో దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు.
- ➤ డీఎస్సీ నియామకాల అంశంపై శాసనసభలో ఆయన మాట్లాడారు.
- ➤ "మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా విద్యార్థులు తయారవుతారని మేం విశ్వసించాం.

### విద్యా ప్రమాణాలు పెంచితేనే
# అభివృద్ధి సాధ్యం

**డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు**



మెగా డీఎస్సీ నియామకాల్లో ఎక్కడా డీవియేషన్ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నియామక ప్రక్రియకు సంబంధించిన వివరాలన్నీ పారదర్శకంగా ఆన్ లైన్‌లోనే ఉంచామన్నారు. వైసీపీ నేతలు హిట్ అండ్ రన్ చర్యలతో దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. డీఎస్సీ నియామకాల అంశంపై శాసన సభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా విద్యార్థులు తయారవుతారని మేం విశ్వసించాం. దానికి అనుగుణంగానే చర్యలు తీసుకున్నాం. ఐటీని ప్రోత్సహించటం ద్వారా టెక్నాలజీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మానవ వనరుల్ని తయారు చేశాం. మిగతా 2లో

### 'ఎంతమందిని వెన్నుపోటు
## పొడుస్తావ్ చంద్రబాబూ?'



- డీఎస్సీ అక్రమాలపై వెన్నుపోటు పార్టీ నేతలు సమాధానం చెప్పకుండా పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.
- సోమవారం ఏపీ మండలి సమావేశాల నేపథ్యంలో బొత్స మీడియాతో మాట్లాడారు. 'డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరగాలి.

డీఎస్సీ అక్రమాలపై వెన్నుపోటు పార్టీ నేతలు సమాధానం చెప్పకుండా పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని మిగతా 2లో

## హమాలి కార్మిక సంఘం

# సీనియర్ సభ్యుడు ముత్త బండ్లయ్య మృతి.

**కుటుంబానికి అండగా నిలిచిన సీఐటీయూ హమాలి వర్కర్స్ యూనియన్**

**అంత్యక్రియల ఖర్చులకు రూ.10 వేల ఆర్థిక సాయం**

**దేవనకొండ, ఆగస్టు 17 (స్ఫూర్తి పత్రిక):** దేవనకొండ మండల కేంద్రానికి చెందిన హమాలి వర్కర్స్ యూనియన్ సీనియర్ సభ్యుడు ముత్త బండ్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల పార్టీ, ప్రజాసంఘాల నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలోని హమాలి వర్కర్స్ యూనియన్ తరఫున అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్మిక సంఘం సభ్యుడి



కుటుంబానికి కష్ట సమయంలో అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని సంఘం నాయకులు తెలిపారు. ముత్త బండ్లయ్య హమాలి కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘంతో కలిసి పనిచేశారని, ఆయన మృతి కార్మిక సంఘానికి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఘనంగా ఏపీయుడబ్ల్యూజే

# ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు ప్రారంభం

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, పాత్రికేయ పింఛను పథకాన్ని అమలు చేయాలి

జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలి

తహసీల్దార్ వలిబాషా, ఎంపీడీవో ప్రభావతి దేవికి వినతి పత్రం అందజేత

వినతి పత్రం అందజేసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు





పెద్దకడబూరు ఆగస్టు 17 (స్ఫూర్తి పత్రిక) ఏపీయుడబ్ల్యూజే ప్లాటినం జూబ్లీ ఉత్సవాల ప్రారంభం సందర్భంగా మండల కేంద్రమైన పెద్దకడబూరులో సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వలిబాషా, ఎంపీడీవో ప్రభావతి దేవికి ఏపీయుడబ్ల్యూజే మండల కమిటీ వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, డబ్ల్యు జే హెచ్ ఎస్ సమస్యలను పరిష్కరించాలని, అలాగే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, పాత్రికేయ పింఛను పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు జెబి భీమన్న, జె పుల్లయ్య, ఎం ఎలియాస్, బి సోమన్న, ఎం రామన్న, యు శివ, ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే దశాబ్దాలుగా జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటాలు.

## వర్కింగ్ జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

రేపల్లె, ఆగస్టు 17,(స్ఫూర్తి పత్రిక) రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్మూరు సత్యం కోరారు. ఈ మేరకు సోమవారం రేపల్లె డివిజనల్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1957 ఆగస్టు 17న ఆవిర్భవించిన ఏపీయూడబ్ల్యూజె పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత, పాత్రికేయ ప్రమాణాల పరిరక్షణ కోసం గత ఏడు దశాబ్దాలుగా నిరంతరం పోరాటాలు సాగిస్తోందన్నారు. 2026 ఆగస్టు 17తో యూనియన్ 69 సంవత్సరాలు పూర్తి చేసుకుని 70వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఏడాది పొడవునా ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించిందన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని, జర్నలిస్టుల ఆరోగ్య పథకం (డబ్ల్యూజేహెచ్ ఎస్)లో ఉన్న లోపాలను సరిచేసి మరింత ప్రయోజనకరంగా మార్చాలని కోరారు. ఆరోగ్య పథకం సమస్యల పరిష్కారానికి ట్రైపార్టైట్ కమిటీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న ఎన్నికల హామీని అమలు చేయాలని, 2018-19 హౌసింగ్ పథకంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో పాత్రికేయ పెన్షన్ పథకాన్ని ప్రారంభించడంతో పాటు జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టాన్ని



తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజె రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్మూరు సత్యం కోరారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన స్థలాన్ని పరిశీలన..

**మండలం లోని కొర్రపాడు, సిద్దరాంపురం గ్రామాల పరిధిలో పలు చోట్ల స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్..**

బుక్కరాయసముద్రం ఆగస్టు 17 (స్ఫూర్తి పత్రిక) ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గఅనంతపురం జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు, సిద్దరాంపురం గ్రామాల పరిధిలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి స్థల పరిశీలన చేశారు. సోమవారం బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడులోని డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ల వద్ద మరియు సిద్దరాంపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల, పరిసర ప్రాంతాలను, ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల జనాభా, ఇళ్ల వివరాలు, ఆయా పంచాయతీలలో ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్లు, స్వచ్ఛ



రథంలు, రోజు చెత్త సేకరణ, కమ్యూనిటీ సోక్ పిట్లు, మ్యాజిక్ డ్రైన్స్, కంపోస్ట్ పిట్లు, కిచెన్ గార్డెన్, స్వచ్ఛంధ్ర కింద క్లీనింగ్ యక్టివిటీలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఆయా ప్రాంతాల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది, హెలీప్యాడ్ ఏర్పాటు, సభా కార్యక్రమం కోసం అవసరమైన స్థలం కోసం పలుచోట్ల పర్యటించి పలు వివరాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.





ఆయా భూములకు సంబంధించి జియో కోఆర్డినేట్స్, సరిహద్దులు, ఇతర వివరాలకు సంబంధించి వెంటనే నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో సాల్మన్, అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్ సునీత, ఆయా శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వీబీ జీ రామ్ జీ పథకం కింద శ్రామికులకు

# పనులు కల్పించడంలో పురోగతి తీసుకొని రావాలి.



**పనులు కల్పించడం లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు.**

**జలధార జలహారతి పనులను వేగవంతం చేయాలి.**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.**

కర్నూలు, (స్ఫూర్తి పత్రిక)ఆగస్టు 17:- వీబీ జీ రామ్ జీ పథకం కింద శ్రామికులకు పనులు కల్పించడంలో పురోగతి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి డ్వామా పిడి ని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి పిజిఆర్ఎస్, రీ సర్వే , జలధార జలహారతి తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీబీ జీ రామ్ జీ పథకం కింద శ్రామికులకు పనులు కల్పించడంలో తుగ్గలి మండలంలో పనులు బాగా కల్పించారన్నారు. కౌతాళం, మంత్రాలయం, కోసిగి తదితర మండలాల్లో పనులు కల్పించడంలో పురోగతి చాలా తక్కువగా ఉందన్నారు. వీటిని మెరుగుపరచాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఏపిఓ లను ఆదేశించారు. పనులు కల్పించడం లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పురోగతి తక్కువ ఉన్న మండలాల్లో సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ ల మీద తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు. జలధార--జలహారతి కార్యక్రమం కింద చేపడుతున్న పనుల పురోగతిపై ప్రతిరోజూ టెలికాన్ఫరెన్స్ నిర్వహించాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పర్యటించి, గుర్తించిన పనుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఇప్పటికే గుర్తించిన పనులను వారం రోజుల్లోగా నమోదు, మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మిగిలిన అర్హత కలిగిన పనులను కూడా త్వరితగతిన గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. మంజూరు పొందిన పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, పనులు ప్రారంభించిన వివరాలను కూడా ప్రతిరోజూ నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ కి సంబంధించి అధికారుల లాగిన్ లలో పెండింగ్ లో ఉన్న అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... ఇకపై ఏ అర్జీ కూడా బియాండ్ ఎస్-ఎల్ఏ వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు..జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ రీ సర్వే కి సంబంధించి విఆర్ఓ



లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై తహసిల్దార్ లు ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. తహసీల్దార్లు తమ పరిధిలోని గ్రామాల వారీగా పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, ఆలస్యానికి గల కారణాలను గుర్తించి, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా తహశీల్దార్ లాగిన్ లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ తహశీల్దార్ లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, డ్వామా పిడి నరసింహా రెడ్డి, డి ఎం హెచ్ ఓ డా.కామేశ్వర ప్రసాద్, పంచాయతీ రాజ్ ఎస్ఈ ప్రభాకర్ రెడ్డి, డి టి సి శాంతకుమారి, డి సి హెచ్ ఎస్ డా. జాఫ్రుల్లా, డి ఆర్ డి ఏ పిడి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా విజేతలకు ఆశాదీప్

# సహకారంతో బహుమతులు ప్రధానం.

కర్నూలు ప్రతినిధి ఆగస్ట్ 17(స్ఫూర్తి పత్రిక)ఓర్వకల్: మండలంలోని శకునాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు సోమవారం ఆశాదీప్ సంస్థ సౌజన్యంతో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని కమతం సునిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, విజేతలు మరింత సాధన చేసి ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలని ఆమె సూచించారు. ఓటమి చెందిన విద్యార్థులు నిరుత్సాహపడకుండా క్రీడల్లో మరింత మెలకువలు నేర్చుకుని రానున్న రోజుల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనడం ద్వారా జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యంతో పాటు నాయకత్వ లక్షణాలు అలవడతాయని ప్రధానోపాధ్యాయిని తెలిపారు. అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాజర్ అలీ, ప్రసన్నలక్ష్మి, విజయశ్యామల, కుమారమ్మ, రత్నకుమార్, గజేంద్రుడు, ప్రసాద్ రెడ్డి, కృష్ణప్ప, కాజా పర్వేష్, తోహీద్ భాను, జయలక్ష్మి, సుమిత్ర పాల్, శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహ తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు.

## ప్రజా వేదిక లో ప్రజల సమస్యల వినతులు స్వీకరించిన ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి.



(డోన్ ప్రతినిధి ఆగస్టు 17 (స్ఫూర్తి పత్రిక): తెలుగుదేశంపార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు ప్రజా వేదిక కార్యక్రమంలో ప్రజల వినతులను స్వీకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండస్ట్రీల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ మంతెన రామరాజు రాష్ట్రంలో ప్రజల సమస్యలు వినతులు స్వీకరించి,వారి సమస్యలను పరిష్కరించి న్యాయం చేస్తామని భరోసా కల్పిస్తూ,బాధితుల సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

## డోన్ డి.ఎస్.పి శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలిపిన డోన్ అక్రిడేషన్ యూనియన్.



(డోన్ ప్రతినిధి ఆగస్టు 17 (స్ఫూర్తి పత్రిక) : 80వ స్వాతంత్ర దినోత్సవ ఆగస్టు 15 తేదీన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేత బెస్ట్ ఇండియన్ పోలీస్ మెడల్ ను అందుకున్న సందర్భంగా డోన్ డి యస్ పి శ్రీనివాసులుకు డోన్ అక్రెడిటేషన్ జర్నలిస్టు యూనియన్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు,స్థానిక డోన్ డి యస్ పి కార్యాలయం లో సోమవారం ఉదయం డోన్ పట్టణ,రూరల్ సి ఐ ఇంతియాజ్ బాషా, రాకేష్ లు బొకే తో పాటు శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం డోన్ అక్రెడిటేషన్ జర్నలిస్టు యూనియన్ నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో అక్రెడిటేషన్ జర్నలిస్టు యూనియన్ నాయకులు , సభ్యులు శేఖర్, యన్ రాజు, అంజి,కల్యాణ్, ఖాదర్ భాష, మల్లికర్జున్,మురళీ, వలిభాష ప్రవీణ్,ఇసాక్,భరత్, రాజేశ్,నవీన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## కూటమిలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు..

**టిడిపి మండల కన్వీనర్ ఈ. విజయభాస్కర్ గౌడ్..**



దేవనకొండ ఆగస్టు 17 (స్ఫూర్తి పత్రిక) కూటమి ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని టిడిపి మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు. దేవన కొండ మండలం కరివేముల లో 265, 266 బూతులలో ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించి మై టీడీపీ యాప్ లో నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల కాలంలో చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించడం జరిగింది. ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ వైస్ చేర్మెన్ మల్లేపల్లి రంగుడు, సొసైటీ చేర్మెన్ రాజశేఖర్ గౌడ్, గిడ్డయ్య గౌడ్ ,నాగరాజు గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, బడేసావలి ,వన్నూరుప్ప, కరివేముల వీరేష్ ,వీరరాజు, క్లస్టర్ ఇంచార్జిలు దినకర్, మాధవకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## విద్యా వైభవాన్ని చాటిన శకటం.. ద్వితీయ బహుమతి కైవసం!

**విశాఖ జిల్లా విద్యాశాఖకు ఘన గౌరవం**


**-- రూపకల్పనలో ప్రతిభ కనబరిచిన జగన్ మోహన్‌కు సన్మానం**



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఆగస్టు 17 (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విశాఖపట్నం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా విద్యాశాఖ తన ప్రతిభను చాటుకుంది. వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాల్లో విశాఖ జిల్లా విద్యాశాఖ రూపొందించిన శకటానికి ద్వితీయ బహుమతి లభించింది. విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, విద్యా ప్రగతి కార్యక్రమాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో శకటం ద్వారా ఆకట్టుకునేలా ప్రదర్శించడం విశేషంగా నిలిచింది. శకట రూపకల్పనతో పాటు సమన్వయంలో సమగ్ర శిక్షా కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ జగన్ మోహన్ కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్‌కుమార్ జగన్ మోహన్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాలను సృజనాత్మకంగా ప్రజలకు చేరువ చేసేలా శకటాన్ని తీర్చిదిద్దడంలో ఆయన చూపిన ప్రతిభ ప్రశంసనీయమని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖకు లభించిన ఈ బహుమతి విద్యాశాఖ అధికారులు, సిబ్బందిలో నూతన ఉత్సాహాన్ని నింపింది. కార్యక్రమంలో విద్యాశాఖ, సమగ్ర శిక్షా సిబ్బంది పాల్గొని జగన్ మోహన్‌కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. విద్యా ప్రగతి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన శకటం.. విశాఖ విద్యాశాఖకు మరో ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది.

## ప్రతిభకు పట్టం కట్టిన సన్యాసినాయుడు జ్ఞాపకార్థ పురస్కారాలు

**పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సత్కారం**









ఉత్తరాంధ్ర ప్రతినిధి ఆగస్టు 17 (స్ఫూర్తి పత్రిక)విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారిని విద్యా రంగంలో మరింత ఉన్నతంగా రాణించేలా ప్రోత్సహించేందుకు వేచలపు సన్యాసినాయుడు జ్ఞాపకార్థం ప్రతిభా పురస్కారాలను అందజేశారు. 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికతో పాటు గడియారాన్ని బహుమతిగా అందజేసి అభినందించారు. విద్యార్థుల కృషిని గుర్తించి వారిని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు సాధించిన విజయాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభకు సమాజం నుంచి ప్రోత్సాహం లభిస్తే వారు మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారని పేర్కొన్నారు. సన్యాసినాయుడు జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపడంతో పాటు, చదువులో ప్రతిభ కనబరిచే ప్రతి విద్యార్థికి ప్రోత్సాహం అందించాలనే సందేశాన్ని చాటిచెప్పింది.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక:విజయనగరం కలెక్టరేట్



విజయనగరం ప్రతినిది ఆగస్టు 17 (స్ఫూర్తి పత్రిక) సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విజయనగరం కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమం జరుగుతుంది అని కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నారు. ప్రజలు తమ సమస్యలతో నేరుగా కలెక్టర్‌ను కలవచ్చు. భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా "రెవెన్యూ క్లినిక్"లి కూడా ఉంటుంది అని తెలిపారు సమస్యలు పై ఫిర్యాదు చేయాలి అంటే నేరుగా ఆధార్ కార్డ్‌తో కలెక్టరేట్‌కు వచ్చి దరఖాస్తు ఇవ్వవచ్చు. రాలేని వారు 1100 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయవచ్చు. ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు

## తగ్గిన కార్ల అమ్మకాలు మారుతి లాభాల స్పీడ్‌కు బ్రేక్


**క్యూ2లో 18 శాతం తగ్గి రూ.3,102 కోట్లకు పరిమితం**



మారుతి సుజుకీ లాభాల స్పీడ్‌కు బ్రేక్‌పడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.3,102 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది రూ.3,786 కోట్లతో పోలిస్తే 18 శాతం తగ్గింది. ఇండెక్సేషన్ ప్రయోజనాలను ఉపసంహరించుకోవడంతోపాటు డెట్ మ్యూచువల్ ఫండ్లపై దీర్ఘకాలిక మూలధన లాభాలపై పన్ను రేట్లలో మార్పుల కారణంగా లాభాలపై ప్రతికూల ప్రభావం చూపాయని కంపెనీ చైర్మన్ ఆర్‌సీ భార్గవ వెల్లడించారు. రూ.10 లక్షల లోపు ధర కలిగిన వాహన విక్రయాలు తగ్గుముఖం పట్టడం ఆందోళన కలిగిస్తున్నదని, దేశీయ వాహన విక్రయాల్లో 80 శాతానికిపైగా వాటా వీటిదేనన్నారు. ఆదాయంలోనూ నిరాశే ఎదురైంది. ఏడాది క్రితం రూ.37,339 కోట్లుగా ఉన్న కంపెనీ ఆదాయం ఈసారికిరూ.37,449 కోట్లకే పెరిగింది.

## నష్టాలతో ప్రారంభమై లాభాలతో మూగిశాయి

**సెన్సెక్స్ 364, నిఫ్టీ 128 పాయింట్ల లాభం**




దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. ప్రారంభంలో భారీగా నష్టపోయిన సూచీలు.. బ్యాంకింగ్, చమురు రంగ షేర్ల నుంచి లభించిన మద్దతుతో తిరిగి కోలుకున్నాయి. 600 పాయింట్ల నష్టంతో ప్రారంభమైన సెన్సెక్స్.. ఒక దశలో 79,500 పాయింట్ల దిగువకు పడిపోయింది. ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలకుతోడు బ్యాంకింగ్, క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గడంతో 363.99 పాయింట్లు లాభపడి 80,369.03 వద్ద ముగిసింది. మరోసూచీ నిఫ్టీ 127.70 పాయింట్లు ఎగబాకి 24,466.85 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు ఆశాజనకంగా ఉండటం, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో తిరిగి సూచీలు లాభాల్లోకి రాగలిగాయి. ఎస్బీఐ షేరు అత్యధికంగా 5 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ షేర్లు లాభాల్లో ముగిశాయి. మారుతి, టాటా మోటర్స్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రాలు నష్టపోయాయి. బ్యాంకింగ్ రంగ సూచీ అత్యధికంగా 2.20 శాతం లాభపడగా, ఆర్థిక సేవలు 2 శాతం, రియల్టీ 1.46 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.28 శాతం, యుటిలిటీ 1.26 శాతం పెరిగాయి.

## ఓలా ఎస్1పై 25 వేల రాయితీ



దేశంలో అతిపెద్ద ఈవీ తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్.. కొనుగోలుదారులకు దీపావళి ధమాకాను అందించింది. తన బాస్ ఆఫర్లలో భాగంగా ఎస్1 స్కూటర్‌పై రూ.25 వేల వరకు డిస్కౌంట్‌తోపాటు రూ.30 వేల వరకు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. దీంట్లో ఫైనాన్స్ ఆఫర్లు, సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్, చార్జింగ్ క్రెడిట్స్‌తో పాటు ఇంకా ఇతరవి ఉన్నాయి. 72 గంటల పాటు అక్టోబర్ 31 వరకు మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉండనున్నది. బాస్ ప్రచారంలో భాగంగా ఓలా ఎస్1 స్కూటర్ రూ.74,999 ప్రారంభ ధరకే అందిస్తున్నది. దీంతోపాటు రూ.25 వేల వరకు డిస్కౌంట్ కల్పిస్తున్న సంస్థ మరో రూ.30 వేల ప్రయోజనాలు అందిస్తున్నది. అలాగే రూ.7 వేల విలువైన ఎనిమిదేండ్లు లేదా 80 వేల కిలోమీటర్లు వ్యారెంటీ, ఎంపిక చేసిన క్రెడిట్ కార్డు ఈఎంఐలపై రూ.5 వేల వరకు ఫైనాన్స్ ఆఫర్లు, రూ.6 వేల విలువైన ఉచితంగా మూవీఓఎస్ం, రూ.7 వేల విలువైన చార్జింగ్ క్రెడిట్, ఎక్సేంజ్ ఆఫర్ కింద మరో రూ.5 వేలు ఇస్తున్నది. ప్రీమియం ఆఫర్లలో భాగంగా రూ.1,14,999కే ఎస్1 ప్రొ, రూ.1,07,499కే ఎస్1 ఎయిర్‌లను విక్రయిస్తున్నది.

## ప్రారంభ నష్టాల నుంచి రికవరీ
## స్వల్ప లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ప్రారంభ నష్టాల నుంచి కోలుకున్నాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 369.99 పాయింట్ల లబ్ధితో 80,369.03 పాయింట్ల వద్ద ముగిసింది. మరోవైపు, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 127.70 పాయింట్లు పుంజుకుని 24,466.85 పాయింట్ల వద్ద స్థిర పడింది. ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్బీఐ షేర్ ఐదు శాతం పుంజుకున్నది. మారుతి సుజుకి ద్వితీయ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు ఇన్వెస్టర్లు, మార్కెట్ల అంచనాలను మిస్ కావడంతో మంగళవారం 6.42 శాతం నష్టపోయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ-50లో 31 షేర్లు లాభాలు గడించాయి. భారతీయ స్టేట్ బ్యాంక్, భారత్ ఎలక్ట్రానిక్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్బీఐ లైఫ్, ఎచిర్ మోటార్స్ 0.5 శాతం లాభ పడ్డాయి. మరోవైపు మారుతి సుజుకి, టాటా మోటార్స్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హీరో మోటో కార్ప్, సన్ ఫార్మా సహా 19 స్టాక్స్ 4.16 శాతం వరకూ నష్టపోయాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 0.92 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.76 శాతం పుంజుకున్నాయి. స్టాక్ మార్కెట్లు పుంజుకోవడానికి బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్ స్టాక్స్ దన్నుగా నిలిచాయి. నిఫ్టీ ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌యూ) ఇండెక్స్ 3.64 శాతం, నిఫ్టీ బ్యాంక్ 2.07, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ 1.53 శాతం, నిఫ్టీ ఫైనాన్సియల్ సర్వీసెస్ 2.08 శాతం లాభ పడ్డాయి. మరోవైపు ఆటో, ఫార్మా, ఐటీ, ఎఫ్ఎంసీజీ, హెల్త్ కేర్ ఇండెక్సులు మంగళవారం నష్టపోయాయి.సోమవారం సైతం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 602.75 పాయింట్లు పుంజుకుని 80,005.04 పాయింట్లు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 158.35 పాయింట్ల లబ్ధితో 24,380.80 పాయింట్ల వద్ద స్థిర పడ్డాయి.

# అమ్మకాలు అంతంతే



**మార్కెట్‌లో కనిపించని ధనత్రయోదశి ఉత్సాహం**
**పుంజుకోని బంగారం, వెండి విక్రయాలు**
**కస్టమర్లు లేక వెలవెలబోయిన నగల దుకాణాలు**
**అధిక ధరలు దెబ్బతీశాయన్న వ్యాపారులు**

ముంబై, అక్టోబర్ 29 : బంగారం, వెండి దుకాణాల్లో ఈసారి ధనత్రయోదశి సందడి పెద్దగా కనిపించలేదు. మంగళవారం ఉదయం ఆరంభం నుంచే నీరసంగా మొదలైన వ్యాపారం.. రాత్రిదాకా అంతంతమాత్రంగానే సాగింది. దీంతో అధిక ధరలు కొనుగోళ్లకు అడ్డంకిగా మారాయన్న అభిప్రాయాలు నగల వర్తకుల నుంచి వినిపించాయి. ఈ క్రమంలోనే గత ఏడాదితో పోల్చితే ఈసారి సేల్స్ 10 శాతం పడిపోవచ్చని అంటున్నారు. నిరుడు ధనత్రయోదశికి ఉన్న ధరతో ప్రస్తుత ధరను చూస్తే 33 శాతం ఎగిసినట్టు గుర్తుచేస్తున్నారు. నాడు (నవంబర్ 11, 2023) తులం 24 క్యారెట్ గోల్డ్ రూ.61,200 పలికింది. ఇప్పుడు రూ.81,400గా ఉన్నది. ఏడాది కాలంలో రూ.20,200 పెరుగుదల చోటుచేసుకున్నది. కాగా, ఏటా దీపావళికి రెండు రోజుల ముందు వచ్చే ఈ ధనత్రయోదశి రోజున బంగారం, వెండి, వజ్రాలు, ఇతరత్రా విలువైన లోహాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తే శుభం కలుగుతుందని అందరి (ముఖ్యంగా హిందువులు) నమ్మకం. అందుకే జ్యుయెల్లరీ మార్కెట్‌లో ఈ రోజుకు చాలా ప్రత్యేకత ఉంటూ వస్తున్నది.

### బాగుంది కానీ..

ఈసారి ధనత్రయోదశి అమ్మకాలు గతంతో చూస్తే 10 శాతం తక్కువగా నమోదు కావచ్చని అఖిల భారత రత్నాలు, ఆభరణాల మండలి చైర్మన్ సైయం మెహ్రా అంటున్నారు. అయితే బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటా 11నిమిషాలదాకా ధనత్రయోదశి ముహూర్తం ఉన్నందున అమ్మకాలు పెరుగుతాయన్న విశ్వాసాన్నే మెహ్రా వ్యక్తం చేస్తున్నారు. అలాగే అధిక ధరల నేపథ్యంలో పరిమాణంపరంగా సేల్స్ తగ్గినా.. విలువపరంగా 20 శాతం ఎక్కువగా నమోదు కావచ్చన్నారు. 2, 3, 4, 5, 8 గ్రాముల బంగారు నాణేలతోపాటు గొలుసులు, చెవి కమ్మలు, బ్రేస్‌లెట్ల వంటి తేలికపాటి నగలకు గిరాకీ కనిపిస్తున్నట్టు చెప్పారు. మరోవైపు రికార్డుస్థాయి ధరలు వ్యాపారావకాశాలను దెబ్బతీశాయని, అందుకే మార్కెట్‌లోకి కస్టమర్లు పెద్దగా రాలేదని జ్యుయెల్లర్స్ చెప్తున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా తులం పుత్తడి ధర గత వారం రూ.81,500 తాకడం గమనార్హం. సోమవారం రూ.400 తగ్గినా.. సేల్స్‌ను అది పెంచలేకపోయింది. నిజానికి దేశంలోకి వచ్చే పసిడి దిగుమతులపై ఇటీవల కేంద్ర ప్రభుత్వం తగ్గించిన సుంకాలు.. అమ్మకాలను పెంచుతాయన్న అభిప్రాయాలు వినిపించాయి. ఈ క్రమంలోనే 99.9 స్వచ్ఛత కలిగిన 24 క్యారెట్ గోల్డ్‌కు ఈసారి డిమాండ్ బాగానే ఉంటుందని ఎంఎంటీసీ-పీఏఎంపీ కూడా అంచనా వేసింది.

### రూ.60,000 కోట్లు..

ధనత్రయోదశికి బంగారం, వెండి తదితర విలువైన లోహాల కొనుగోళ్లేగాక వాహనాలు, గృహాలు, ఇతరత్రా విలువైన గృహోపకరణాల అమ్మకాలూ జోరుగా సాగుతాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది ధనత్రయోదశి విక్రయాల విలువ దేశవ్యాప్తంగా రూ.60,000 కోట్లుగా ఉండొచ్చని అఖిల భారత వర్తకుల సమాఖ్య (సీఏఐటీ) అంచనా వేస్తున్నది. ఇందులో బంగారం వాటానే రూ.20,000 కోట్లుగా ఉంటుందని, వెండి అమ్మకాలు రూ.2,500 కోట్లుగా ఉంటాయని సీఏఐటీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ అంటున్నారు. వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు, స్మార్ట్ టెలివిజన్లు, మొబైల్ ఫోన్లు, మిక్సర్-గ్రైండర్లు, మైక్రోవేవ్ అవెన్లు, ఏసీలు ఇలా అన్నింటికీ గిరాకీ ఉంటుందని చెప్తున్నారు.

### మళ్లీ పెరిగిన బంగారం ధర

బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. సోమవారం రికార్డు స్థాయిల నుంచి తగ్గిన గోల్డ్ రేట్లు.. మంగళవారం తిరిగి పుంజుకున్నాయి. దీంతో ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ పుత్తడి విలువ రూ.300 పెరిగి రూ.81,400 పలికింది. ఇది శనివారం నమోదైన ఆల్‌టైమ్ హై రూ.81,500కు సమీప స్థాయి కావడం గమనార్హం. మరోవైపు వెండి ధర కిలో రూ.200 ఎగిసి రూ.99,700 వద్ద ఆగింది. పారిశ్రామిక, నాణేల తయారీదారుల నుంచి వచ్చిన డిమాండ్ కలిసొచ్చిందంటూ వ్యాపార సరళిని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కాగా, నిరుడు ధనత్రయోదశి రోజున కిలో వెండి రూ.74,000 పలికింది. దీంతో ఏడాదిలో రేట్లు 35 శాతం పెరిగినట్టైంది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం ధర రూ.80,450గా, 22 క్యారెట్ రూ.73,750గా ఉన్నాయి. రూ.650, 600 చొప్పున పెరుగుదల కనిపించింది.

## 10 నిమిషాల్లో మీ ఇంటికే బంగారం ధనత్రయోదశికి బంపరాఫర్

ధన త్రయోదశి ఏటా దీపావళి ముందు వచ్చే ఈ ధన త్రయోదశిని దేశవ్యాప్తంగా హిందువులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుంటారు. ధన త్రయోదశి లక్ష్మీదేవికి ఎంతో ప్రీతికరమైన రోజుగా భావిస్తారు. ఈ పండగ రోజున బంగారం కొనుగోలు చేయడం వలన ఇంటికి శుభం కలుగుతుందని, శ్రేయస్సు చేకూరుతుందని విశ్వాసం. అందుకే ప్రస్తుతం బంగారం ధరలు రికార్డు స్థాయిలో ఉన్నప్పటికీ ఒక్క గ్రామైనా సరే కొనేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. కుదరని వాళ్లు వెండి ఇతర వస్తువులను కొనుగోలు చేసి ఇంట్లో లక్ష్మీదేవికి వద్ద ఉంచి పూజ చేస్తారు. అయితే, ఈ ధన త్రయోదశికి బంగారం దుకాణంకు వెళ్లకుండానే పది నిమిషాల్లో మనకు అవసరమైన బంగారు, వెండి నాణేలను ఇంటి వద్దకే తెప్పించుకోవచ్చు. అదెలా అంటారా.. క్విక్ కామర్స్ సంస్థలు బ్లింకిట్, బిగ్ బాస్కెట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెప్టో ద్వారా. ఇవి ఈ దీపావళికి బంగారు, వెండి నాణేలను ఇంటి వద్దకే.. అది కూడా మనం ఆర్డర్ చేసిన పది నిమిషాల్లోనే డెలివరీ చేసేందుకు ముందుకొచ్చాయి. ఇందుకోసం ఆయా సంస్థలు పలు జువెల్లరీ సంస్థలతో భాగస్వామ్యంతో డెలివరీ చేసేందుకు సిద్ధమయ్యాయి.

### బ్లింకిట్..

బ్లింకిట్ మలబార్ గోల్డ్ అండ్ డైమంట్స్, జోయాలుక్కాస్ సంస్థల భాగస్వామ్యంతో వెండి, బంగారు నాణేలను పది



నిమిషాల్లోనే డెలివరీ చేయనుంది. ఈ విషయాన్ని బ్లింకిట్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో అల్బిందర్ ధిండ్సా ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ మేరకు ధన త్రయోదశి శుభాకాంక్షలు తెలిపారు. మలబార్, జోయాలుక్కాస్, %వీమీజ% వంటి విశ్వసనీయ బ్రాండ్‌ల నుండి వెండి (10గ్రా), గోల్డ్ (1గ్రా, 0.5గ్రా) నాణేలను డెలివరీ చేయనున్నట్లు వెల్లడించారు.

### బిగ్ బాస్కెట్..

టాటా బ్రాండ్ తనిష్క్ జువెల్లరీ భాగస్వామ్యంతో బిగ్ బాస్కెట్ పలు నగరాల్లో ఈ సేవలను అందిస్తోంది. గోల్డ్, సిల్వర్ కాయిన్స్‌ని ఈ పండగ సీజన్‌లో ఇంటికి డెలివరీ చేస్తోంది. దుకాణాలకు వెళ్లకుండానే 999.9 ప్యూరిటీతో లక్ష్మీ గణేశ్ వెండి నాణేలు, 22 క్యారెట్ల గ్రాము విలువైన గోల్డ్ కాయిన్‌తోపాటు లక్ష్మి మోటిఫ్‌తో ఉన్న గ్రాము బంగారు నాణేన్ని కూడా డెలివరీ చేసేందుకు సిద్ధమైంది.

### స్విగ్గీ ఇన్‌స్టామార్ట్..

స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ మలబార్ గోల్డ్ అండ్ డైమంట్స్, ముత్తూట్ ఎగ్జిమ్, జార్ భాగస్వామ్యంతో కస్టమర్లకు ఈ సేవలు అందిస్తోంది. స్విగ్గీ ద్వారా.. 0.1 గ్రా, 0.25 గ్రా, 0.5 గ్రా, 1 గ్రా బరువుతో జార్ 24 క్యారెట్ గోల్డ్ కాయిన్స్‌ను కస్టమర్లు కొనుగోలు చేయొచ్చు. ఇక ముత్తూట్ ఎగ్జిమ్ 24 క్యారెట్ల గ్రాము గోల్డ్ కాయిన్ అందిస్తోంది. మలబార్ నుంచి 24 క్యారెట్ల గోల్డ్ కాయిన్ (1 గ్రా), 5 గ్రా, 11.66 గ్రా, 20 గ్రాముల ఎంపికతో 999 స్వచ్ఛమైన వెండి నాణేలను స్విగ్గీ ద్వారా కొనుగోలు చేయొచ్చు.

### జెప్టో..


జెప్టో తన కస్టమర్లకు 24 క్యారెట్ల 999 ప్యూర్ సిల్వర్ కాయిన్ (10 గ్రా)తో పాటు 0.1 గ్రా, 0.5 గ్రా, 1 గ్రా బరువుతో 24 క్యారెట్ల బన్యన్ ట్రీ గోల్డ్ కాయిన్‌ను కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పిస్తోంది. ఇక మలబార్ 24 క్యారెట్ల రోజ్ గోల్డ్ కాయిన్ (0.5 గ్రా), 24 క్యారెట్ల లక్ష్మీ గోల్డ్ కాయిన్ (1 గ్రా), 999 ప్యూర్ లక్ష్మీ గణేష్ సిల్వర్ కాయిన్ (10 గ్రా)తో సహా మరికొన్నింటిని జెప్టో ద్వారా ఆన్‌లైన్ డెలివరీ చేస్తోంది. ఇంకెందుకు ఆలస్యం ఆయా సంస్థల ద్వారా మీరు కూడా ఈ ధనత్రయోదశికి గోల్డ్, సిల్వర్ కాయిన్స్‌ను ఇంటి వద్దకే తెప్పించుకోండి.

## ఎలక్ట్రిక్ కార్లలో పంచ పాండవులు ఇవే రేంజ్, స్పీడ్, కెపాసిటీలో వీటికివే సాటి











దేశంలోని రహదారులపై ఎలక్ట్రిక్ కార్ల పరుగులు ఊపందుకున్నాయి. వాటి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ప్రముఖ కార్ల తయారీ సంస్థలన్నీ ఈ విభాగంలో తమ ఉత్పత్తులను ప్రారంభించాయి. పెట్రోలు, డీజిల్ తో నడిచే వాహనాలతో పోల్చితే వీటికి ఖర్చు చాలా తక్కువగా ఉంటుంది. అలాగే పర్యావరణానికి నష్టం వాటిల్లదు. దీంతో చాలామంది ఎలక్ట్రిక్ కార్ల వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే వాటి ధర, రేంజ్ విషయంలో అనేక సందేహాలు కలుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో ఐదు మంచి ఎలక్ట్రిక్ కార్ల గురించి తెలుసుకుందాం. వాటి ధర, ప్రత్యేకతలు, ఇంజిన్ సామర్థ్యం, ఇతర వివరాలు ఇలా ఉన్నాయి. దేశంలో అత్యంత చిన్నదైన, తక్కువ ధరలో లభిస్తున్న ఎలక్ట్రిక్ కారు ఎంజీ కామెట్. ఈ కారు కేవలం 2.9 మీటర్ల పొడవు, 1.5 మీటర్ల వెడల్పు, 1.6 మీటర్ల ఎత్తు మాత్రమే ఉంటుంది. పట్టణ ట్రాఫిక్ లో సులభంగా నడపడంతో పాటు చిన్న ప్రదేశాల్లో కూడా ఈజీగా పార్కింగ్ చేసుకోవచ్చు. దీనిలోని 17.3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ని ఒక్కసారి పూర్తిగా చార్జింగ్ చేస్తే దాదాపు 230 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. దీనికి డీసీ ఫాస్ట్ చార్జింగ్ సదుపాయం లేదు. టైప్ 2 ఏసీ చార్జర్ తో సుమారు ఐదు గంటల్లో 80 శాతం చార్జింగ్ అవుతుంది. దీని మోటారు నుంచి 41 బీహెచ్ పీ, 110 ఎన్ఎం టార్క్ విడుదల అవుతుంది. ఎంపీ కామెట్ కారు ధర రూ.6.9 లక్షలు. దేశంలో అత్యంత చిన్నదైన, తక్కువ ధరలో లభిస్తున్న ఎలక్ట్రిక్ కారు ఎంజీ కామెట్. ఈ కారు కేవలం 2.9 మీటర్ల పొడవు, 1.5 మీటర్ల వెడల్పు, 1.6 మీటర్ల ఎత్తు మాత్రమే ఉంటుంది. పట్టణ ట్రాఫిక్ లో సులభంగా నడపడంతో పాటు చిన్న ప్రదేశాల్లో కూడా ఈజీగా పార్కింగ్ చేసుకోవచ్చు. దీనిలోని 17.3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ని ఒక్కసారి పూర్తిగా చార్జింగ్ చేస్తే దాదాపు 230 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. దీనికి డీసీ ఫాస్ట్ చార్జింగ్ సదుపాయం లేదు. టైప్ 2 ఏసీ చార్జర్ తో సుమారు ఐదు గంటల్లో 80 శాతం చార్జింగ్ అవుతుంది. దీని మోటారు నుంచి 41 బీహెచ్ పీ, 110 ఎన్ఎం టార్క్ విడుదల అవుతుంది. ఎంపీ కామెట్ కారు ధర రూ.6.9 లక్షలు. టాటా టియాగో అత్యంత అందుబాటు ధరలో ఉంటే కారుగా పేరు పొందింది. దీని ధర రూ.7.9 లక్షల నుంచి మొదలవుతుంది. మీడియం రేంజ్ (ఎంఆర్), లాంగ్ రేంజ్ (ఎల్ఆర్) అనే రకాల మోడళ్లలో తీసుకువచ్చారు. ఎంఆర్ లో 19.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. ఈ మోడల్ 257 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. ఎల్ఆర్ మోడల్ లో 24 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ అమర్చారు. ఒక్కసారి చార్జింగ్ చేసుకుంటే 315 కిలోమీటర్లు పరుగులు పెడుతుంది. 15ఏ చార్జర్ తో సుమారు 9 గంటల్లో 80 శాతం వరకూ చార్జింగ్ చేసుకోవచ్చు. అదే డీసీ చార్జర్ తో గంటలోనే పూర్తవుతుంది. టాటా టియాగో అత్యంత అందుబాటు ధరలో ఉంటే కారుగా పేరు పొందింది. దీని ధర రూ.7.9 లక్షల నుంచి మొదలవుతుంది. మీడియం రేంజ్ (ఎంఆర్), లాంగ్ రేంజ్ (ఎల్ఆర్) అనే రకాల మోడళ్లలో తీసుకువచ్చారు. ఎంఆర్ లో 19.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. ఈ మోడల్ 257 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. ఎల్ఆర్ మోడల్ లో 24 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ అమర్చారు. ఒక్కసారి చార్జింగ్ చేసుకుంటే 315 కిలోమీటర్లు పరుగులు పెడుతుంది. 15ఏ చార్జర్ తో సుమారు 9 గంటల్లో 80 శాతం వరకూ చార్జింగ్ చేసుకోవచ్చు. అదే డీసీ చార్జర్ తో గంటలోనే పూర్తవుతుంది. సెట్రోయిన్ ఈ-సీ3 కారులో 29.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. ఒక్కసారి చార్జింగ్ చేస్తే దాదాపు 320 కిలోమీటర్లు నడుస్తుంది. నాలుగు స్పీకర్లు, 10.2 అంగుళాల టచ్ స్క్రీన్, ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే కోసం వైర్ లైస్ సపోర్టు తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. మోటారు నుంచి 76 బీహెచ్ పీ, 143 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి అవుతుంది. 15 ఏ చార్జర్ తో దాదాపు 10 గంటలలో పూర్తి చార్జింగ్ చేసుకోవచ్చు. డీసీ ఫాస్ట్ చార్జర్ ను ఉపయోగిస్తే గంటలోనే పూర్తవుతుంది. ఈ ఎలక్ట్రిక్ కారు రూ.11.70 లక్షలకు అందుబాటులో ఉంది. సెట్రోయిన్ ఈ-సీ3 కారులో 29.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. ఒక్కసారి చార్జింగ్ చేస్తే దాదాపు 320 కిలోమీటర్లు నడుస్తుంది. నాలుగు స్పీకర్లు, 10.2 అంగుళాల టచ్ స్క్రీన్, ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే కోసం వైర్ లైస్ సపోర్టు తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. మోటారు నుంచి 76 బీహెచ్ పీ, 143 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి అవుతుంది. 15 ఏ చార్జర్ తో దాదాపు 10 గంటలలో పూర్తి చార్జింగ్ చేసుకోవచ్చు. డీసీ ఫాస్ట్ చార్జర్ ను ఉపయోగిస్తే గంటలోనే పూర్తవుతుంది. ఈ ఎలక్ట్రిక్ కారు రూ.11.70 లక్షలకు అందుబాటులో ఉంది. టాటా పంచ్ ఎలక్ట్రిక్ కారు రెండు రకాల బ్యాటరీ ప్యాక్ లలో అందుబాటులోకి వచ్చింది. 25 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ 315 కిలోమీటర్లు, 36 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ 421 కిలోమీటర్ల రేంజ్ ఇస్తాయి. సిటీ, ఎకో, స్పోర్ట్ అనే మూడు రకాల మోడ్ లలో ఆకట్టుకుంటోంది. దీనిలో మొదటి సారిగా యాక్టి.ఈవీ అనే ఆర్కిటెక్చర్ ను ఉపయోగించారు. దీని గ్రౌండ్ క్లియరెన్స్ 190 ఎంఎం ఉండడంతో పట్టణ రహదారులతో పాటు ఎత్తయిన పర్వతాల రోడ్లపై కూడా సునాయాసంగా ప్రయాణం చేయవచ్చు. ఈ కారు ధర రూ.10.9 లక్షలు. టాటా పంచ్ ఎలక్ట్రిక్ కారు రెండు రకాల బ్యాటరీ ప్యాక్ లలో అందుబాటులోకి వచ్చింది. 25 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ 315 కిలోమీటర్లు, 36 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ 421 కిలోమీటర్ల రేంజ్ ఇస్తాయి. సిటీ, ఎకో, స్పోర్ట్ అనే మూడు రకాల మోడ్ లలో ఆకట్టుకుంటోంది. దీనిలో మొదటి సారిగా యాక్టి.ఈవీ అనే ఆర్కిటెక్చర్ ను ఉపయోగించారు. దీని గ్రౌండ్ క్లియరెన్స్ 190 ఎంఎం ఉండడంతో పట్టణ రహదారులతో పాటు ఎత్తయిన పర్వతాల రోడ్లపై కూడా సునాయాసంగా ప్రయాణం చేయవచ్చు. ఈ కారు ధర రూ.10.9 లక్షలు. ఎలక్ట్రిక్ కారు కొనుగోలు చేయాలనుకునే వారికి టాటా టిగోర్ మంచి ఎంపిక. ఈ కారును ఒక్కసారి చార్జింగ్ చేస్తే 315 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. 26 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్, ఫోర్ స్టార్ గ్లోబల్ ఎన్ సీఏపీ భద్రతా రేటింగ్ దీని ప్రత్యేకతలు. సాధారణ 15 ఏ చార్జర్ ను ఉపయోగించి సుమారు 9 గంటలలో పది శాతం నుంచి 80 శాతం చార్జింగ్ చేసుకోవచ్చు. అదే డీసీ చార్జర్ తో కేవలం ఒక గంటలో పూర్తవుతుంది. అలాగే మోటారు నుంచి 73 బీహెచ్ పీ, 170 ఎన్ ఎం గరిష్ట టార్క్ విడుదల అవుతుంది. ఈ కారు రూ.12.50 లక్షలకు అందుబాటులో ఉంది. ఎలక్ట్రిక్ కారు కొనుగోలు చేయాలనుకునే వారికి టాటా టిగోర్ మంచి ఎంపిక. ఈ కారును ఒక్కసారి చార్జింగ్ చేస్తే 315 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. 26 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్, ఫోర్ స్టార్ గ్లోబల్ ఎన్ సీఏపీ భద్రతా రేటింగ్ దీని ప్రత్యేకతలు. సాధారణ 15 ఏ చార్జర్ ను ఉపయోగించి సుమారు 9 గంటలలో పది శాతం నుంచి 80 శాతం చార్జింగ్ చేసుకోవచ్చు. అదే డీసీ చార్జర్ తో కేవలం ఒక గంటలో పూర్తవుతుంది. అలాగే మోటారు నుంచి 73 బీహెచ్ పీ, 170 ఎన్ ఎం గరిష్ట టార్క్ విడుదల అవుతుంది. ఈ కారు రూ.12.50 లక్షలకు అందుబాటులో ఉంది.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com